క్లుప్తంగా

వీరభద్రుని సేవలో బుల్లితెర నటులు



ఆలయ విశిష్టత తెలుసుకుంటున్న దృశ్యం

లేపాక్షి: మండల కేంద్రంలోని వీరభద్రస్వామి ఆలయాన్ని బుల్లితెర నటులు నవీన్, గోపాలక్రిష్ణ ఆదివారం సందర్శించారు. వారికి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలోని శిల్పాలు, చిత్రలేఖనాలను వారు తిలకించారు. అనంతరం వీరభద్రస్వామి, దుర్గాదేవి ఆలయాల్లో పూజలు చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అంజినరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు బసవేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట

లేపాక్షి: మండలంలోని పి.సడ్లపల్లిలో నూతనంగా నిర్మించిన శివాలయంలో సోమవారం బసవేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట నిర్వహిస్తామని సర్పంచ్ అశ్వత్తనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం తెలిపారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవం, మహాకుంభాభిషేకం తదితర కార్యక్రమం నిర్వహిస్తామని, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలన్నారు.

ఘనంగా మైలార లింగేశ్వర స్వామి ఉత్సవం



మధూడిలో మైలార లింగేశ్వర స్వామిని ఊరేగిస్తున్న దృశ్యం

అగళి: మండల పరిధిలోని మధూడి గ్రామంలో ఆదివారం మైలార లింగేశ్వర స్వామి ఉత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామిని పూలమాలలతో అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గొరవయ్యల నృత్య ప్రదర్శనల నడుమ పల్లకీలో స్వామిని ఊరేగించారు. మహా మంగళ హారతి అనంతరం భక్తులకు ప్రసాదం అందజేశారు.

ఆశావర్కర్ల మండల కమిటీ ఎంపిక



నూతన కమిటీ సభ్యులను అభినందిస్తున్న దృశ్యం

అగళి: స్థానిక పాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం ఆశావర్కర్స్ నూతన మండల కమిటీని ఎన్నుకునేందుకు సమావేశం నిర్వహించారు. ఏపీ ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సౌభాగ్య, అధ్యక్షుడు సాంబశివ, జిల్లా కమిటీ లీడర్స్ మహలక్ష్మి, అంజమ్మ ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షురాలిగా మహలక్ష్మి, కార్యదర్శిగా ఆలూడి త్రివేణి, కోశాధికారిగా భాగ్యమ్మను ఎన్నుకొన్నారు.

ఘనంగా మెహర్ బాబా జయంతి

పావగడ: మెహర్ బాబా 130వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని దళవాయి బావి వీధిలో వెలసిన మెహర్ బాబా ఆలయంలో ఉదయం 5 గంటల ప్రాంతంలో ఆలయ సమితి అధ్యక్షుడు రఘుపతి నాయుడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. 9 గంటలకు భజన చేశారు. అనంతరం చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించారు. సాయంత్రం బాబా చిత్రపటాన్ని పట్టణంలోని ప్రధాన రోడ్డులో ఊరేగించారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భజనలు చేసుకుంటూ క్యూలో వెళ్లడం విశేషం.

ఆకట్టుకున్న సాహితీయాత్ర



కార్యక్రమంలో పాల్గొన్న కవులు

పెనుకొండ: పట్టణంలో ఆదివారం చేపట్టిన సాహితీ యాత్ర ఆహూతులను ఆకట్టుకుంది. పట్టణంలోని గగన్ మహల్‌లో ఆదివారం జరిగిన ఈ సాహితీ యాత్ర కార్యక్రమంలో ఆద్యంతం కవులు, కళాకారులు, సాహితీవేత్తలను ఎంతో ఆకట్టుకున్నారు. జిల్లా రచయిత సంఘం అధ్యక్షులు జాబిలి చాంద్‌బాషా ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఎస్కే యూనివర్సిటీ తెలుగు శాఖాధిపతి బాలసుబ్రహ్మణ్యం, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత బాబు, ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. విజయనగర రాజుల రెండ రాజధాని అయిన పెనుకొండ పట్టణంలో ఇంత పెద్ద ఎత్తున కవితా యాత్ర నిర్వహించడం అభినందనీయమన్నారు. పెనుకొండ సాహితీ వైభవం, మత సామరస్యం, శ్రీకృష్ణదేవరాయల సాహితీ వైభవాన్ని కొనియాడుతూ కవిత, పాటలు, కథ, పాద్యాలు, సాహిత్యంతో అలరించారు. కార్యక్రమంలో ముఖ్యులు డాక్టర్ షమీవుల్లా, రవిశంకర్ గురూజీ, కోగిర జయచంద్ర, సుమనజయంతి, కొత్తపల్లి సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

• మంత్రి ఉషశ్రీ చరణ్



మాట్లాడుతున్న మంత్రి ఉషశ్రీచరణ్

సోమందేపల్లి: జరుగబోవు సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి, సమన్వయ కర్త ఉషశ్రీ చరణ్ పిలుపు నిచ్చారు. ఆదివారం మండలంలోని వెలిదడకల గ్రామంలో గుడిపల్లి, తుంగోడు, వెలిదడకల పంచాయతీలకు చెందిన పార్టీ శ్రేణులతో సమావేశం ఏర్పాటు చేశారు. మంత్రి మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో అనేక సంక్షేమ పథకాలు పొందిన అన్ని వర్గాల ప్రజలు మరో మారు సీఎంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని చూసేందుకు ఎదురు చూస్తున్నారన్నారు. గ్రామ స్థాయిలో కలిసి కట్టుగా పనిచేసి పార్టీను మరింత బలోపేతం చేయాలని సూచించారు. టీడీపీ, జనసేనతో పాటు విపక్షాలన్నీ ఏకమైన ప్రజలు వారికి ఓటుతో సమాధానం చెబుతారన్నారు. గ్రామ స్థాయిలో సచివాలయ వ్యవస్థ ద్వారా పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ కన్వీనర్ వెంకట రత్నం, జెడ్పీటీసీ అశోక్, సర్పంచ్‌లు గంగమ్మ, నిర్మలమ్మ, నాయకులు రమాకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సి.ఆర్. వెంకట్రామి రెడ్డి, ఎల్లారెడ్డి, కిష్టప్ప, నాగరాజు రావు, అమర్, సూరి, తిమ్మారెడ్డి, శివారెడ్డి, ప్రతాప్, కేశవ, లోకేష్, ఇమామ్ వలి, శ్రీనివాసులు, శ్రీనాథ్, ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్

సోమందేపల్లి: పెనుకొండలో మంత్రి, నియోజకవర్గ సమన్వయ కర్త ఉషా శ్రీ చరణ్ సమక్షంలో మండల కేంద్రంలోని టీడీపీకి చెందిన 15 కుటుంబాలు ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి మంత్రి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, అన్నివిధాలుగా అండగా ఉంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

వైఎస్సార్‌సీపీతోనే రాష్ట్రాభివృద్ధి



సింగేపల్లిలో ప్రచారం చేస్తున్న సమన్వయకర్త ఈరలక్కప్ప

గుడిబండ: రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించిన ఘనత సీఎం జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని సమన్వయకర్త ఈరలక్కప్ప తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని సింగేపల్లి గ్రామంలో పర్యటించారు. తొలుత పాతప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సింగేపల్లి గ్రామంలో టీడీపీ నాయకులు మైలారెడ్డి, మాలింగప్ప, రవి, తదితర కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి ఈరలక్కప్ప పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేసి జగనన్నను మళ్లీ సీఎంగా జగనన్నను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో గత నాలుగున్నరేళ్లలో వైఎస్ జగన్ ప్రభుత్వం చేపట్టిన విప్లవాత్మక సంస్కరణలు, సంక్షేమాభివృద్ధి పథకాలతో గ్రామాలు అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయని సర్పంచ్ కరుణాకర్ తెలిపారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీబీ శివ కుమార్, వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ నళిని, జెడ్పీటీసీ భూతరాజ్, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు రంగస్వామి, డీఎల్ యంజారేగౌడ్, జగదాంబ క్రిష్టప్ప, వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



టీడీపీ నాయకులను వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

మారెమ్మ విగ్రహ ఏర్పాటుకు విరాళం



నగదు అందిస్తున్న దాతలు వేదవతి నరసింహారెడ్డి, మురళీమోహన్‌రెడ్డి

పరిగి: మండలంలోని శ్రీరంగరాజుపల్లి పాత ఎస్సీ కాలనీలో నిర్మించిన మారెమ్మ అమ్మవారి విగ్రహానికి వైస్ ఎంపీపీ వేదవతి నరసింహారెడ్డి, వైస్ సర్పంచ్ మురళీమోహన్‌రెడ్డి రూ.1,10,000 విరాళం ఆదివారం అందించారు. భవిష్యత్తులో ఆలయాభివృద్ధికి సహకారం అందిస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి కిరణ్, ఎంపీటీసీ శ్రీనివాసులు, గ్రామపెద్దలు నాగప్ప, నారాయణ, సోము, గంగప్ప, నారాయణస్వామి, నంజుండప్ప, హనుమంతరాయప్ప తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు వేణురెడ్డి

హిందూపురం: వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా సమష్టిగా పనిచేద్దామని నియోజకవర్గ నాయకుడు గుడ్డంపల్లి వేణురెడ్డి అన్నారు. ఆదివారం మార్కండేయనగర్, ముద్దిరెడ్డిపల్లిలో పార్టీ నాయకులు, కౌన్సిలర్లతో పర్యటించి రాష్ట్ర తొగటవీర కార్పొరేషన్ డైరెక్టర్ నాగజ్యోతి, నాయకుడు రామకృష్ణారెడ్డి ఇంటికి వెళ్లి తేనేటి విందు స్వీకరించారు. అలాగే ముద్దిరెడ్డిపల్లిలోని మాజీ కౌన్సిలర్ నాగభూషణ్ రెడ్డి ఇంటికి వెళ్లి వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు. అలాగే పలువురు ప్రముఖుల ఇళ్లకు వెళ్లి మాట్లాడారు. పార్టీ గెలుపుతోనే మన భవిష్యత్తు ఉంటుందని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. కలిసికట్టుగా ఉన్నప్పుడే పార్టీ గెలుపు సులభతరం అవుతుందన్నారు. కార్యక్రమంలో కొల్లకుంట ఆనంద్‌రెడ్డి, కౌన్సిలర్లు శివ, ముస్తక్, చంద్ర నాయకులు నక్కలపల్లి శ్రీరాంరెడ్డి, తిమ్మారెడ్డి, ద్వారకనాథ్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శివశంకర్ రెడ్డి, శివ, సోమురెడ్డి, మారుతీరెడ్డి, గోవిందరెడ్డి, శంకర్‌రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రవి,రాము, తదితర నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

టీడీపీ మాయ మాటలు నమ్మొద్దు



గోరంట్లలో సంక్షేమ పథకాలు వివరిస్తున్న చరణ్ రెడ్డి తదితరులు

గోరంట్ల: రాజకీయ లబ్ధి కోసం టీడీపీ అధినేత చంద్రబాబు ప్రజలను మభ్యపెట్టడానికి హామీలు ఇస్తున్నారని, ఆయన మాటలు నమ్మొద్దని మంత్రి, పెనుకొండ నియోజకవర్గ సమన్వయకర్త ఉషశ్రీ భర్త చరణ్‌రెడ్డి అన్నారు. ఆదివారం గోరంట్ల పట్టణంలోని ఎండలమ్మబండ వీధి, కొలిమి చింత మానువీధి, హరిజన వాడ లో సర్పంచ్ సరోజ బాయి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆత్మీయ పలకరింపు కార్యక్రమం నిర్వహించారు. ఆయన పార్టీ శ్రేణులతో కలిసి ప్రతి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, టౌన్ కన్వీనర్ ధనుంజయరెడ్డి, మైనార్టీ కార్పోరేషన్ డైరెక్టర్ ఫక్రుద్దీన్ సాహెబ్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు డాక్టర్ బాషా, గోరంట్ల పంచాయతీ ఉప సర్పంచ్ రాజారెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ సమరసింహారెడ్డి, ఎంపీటీసీ సోముశేఖర్, నాయకులు రంగారెడ్డి, చాంద్‌బాషా, భానుప్రకాష్, నాగేనాయక్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోరా?



రోగిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే హెచ్‌వీ వెంకటేశ్

పావగడ: స్థానిక ప్రభుత్వాసుపత్రిలో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని చూసి ఎమ్మెల్యే హెచ్‌వీ వెంకటేశ్ వైద్యులపై మండిపడ్డారు. ఆదివారం ఆయన ప్రభుత్వాసుపత్రిని ఆకస్మికంగా సందర్శించారు. మహిళా వార్డులను పరిశీలించి రోగుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆస్పత్రి పరిశుభ్రంగా ఉంటే రోగులు సైతం త్వరగా కోలుకుంటారన్నారు. ఆస్పత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రోగులతో గౌరవంగా మెలగాలని, లంచాలు తీసుకోకుండా సకాలంలో వారికి చికిత్స అందించాలని ఆదేశించారు. అనంతరం క్యాతగానకెరె గ్రామం అంజనేయస్వామి దేవాలయంలో జరుగుతున్న సంప్రోక్ష మహోత్సవంలో పాల్గొన్నారు. కన్మేడి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో శంకరరెడ్డి, ఎగువపల్లి నాని, ఎర్రిస్వామి, మల్లికార్జున, హొసహళ్ళి మంజు పాల్గొన్నారు.

శివరాత్రి ఉత్సవాలు విజయవంతం చేద్దాం



సమావేశంలో పాల్గొన్న కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు

లేపాక్షి: పర్యాటక కేంద్రమైన లేపాక్షి వీరభద్రస్వామి ఆలయంలో మార్చి 7 నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి ఉత్సవాల విజయవంతంపై ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ అధ్యక్షతన ఆదివారం ఉదయం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉత్సవాలను తిలకించడానికి వచ్చే భక్తులు, యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని చైర్మన్ సూచించారు. లైటింగ్స్, తాగునీటి సౌకర్యం, డెకరేషన్, సాంస్కృతిక కార్యక్రమాలు, తీర్థప్రసాదాలు, అన్నదానం, బ్రహ్మరథోత్సవం, పూలపల్లకి తదితర కార్యక్రమాలను వైభవంగా నిర్వహించేందుకు అందరూ సహకారించాలన్నారు. కార్యక్రమంలో ఆలయ కార్యానిర్వహణాధికారి నరసింహమూర్తి, సర్పంచ్ ఆదినారాయణ, వైస్ ఎంపీపీ అంజినరెడ్డి, కమిటీ సభ్యులు సాయిలీలా, నరసింహమూర్తి, ఎం.మంజుల, శంకరప్ప, శాంతమ్మ, నాగరాజు, నాయకులు గోపాల్‌క్రిష్ణ, మదన్‌మోహన్, నరసింహులు, శివ, మూర్తి, వేణుగోపాల్‌రెడ్డి, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బాలా చౌడేశ్వరీ దేవి జాతర





ఊటుకూరులో ప్రత్యేక అలంకరణలో బాలా, బాలా చౌడేశ్వరీ దేవి ఉత్సవ విగ్రహాలు



బాలా చౌడేశ్వరీదేవి ఉత్సవ విగ్రహాన్ని దర్శించుకుంటున్న మంత్రి ఉషశ్రీ చరణ్

పరిగి: ఊటుకూరు బాలా చౌడేశ్వరీ దేవి అమ్మవారి జాతర ఆదివారం వైభవంగా జరిగింది. ఉదయాన్నే అమ్మవారి ఆలయంలో విశిష్ట పూజలు నిర్వహించారు. తొలుత మహిళలు అమ్మవారికి జ్యోతులు మోసి, ఆలయంలో సమర్పించారు. ఉత్సవ మూర్తి విగ్రహాన్ని ఆలయ ప్రాంగణం నుంచి ప్రతి వీధిలో గ్రామమంతా ఊరేగించారు.

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మంత్రి..

ఊటుకూరులో వెలసిన సుప్రసిద్ధ ఆలయమైన బాలా చౌడేశ్వరీదేవి జాతరలో మంత్రి ఉషశ్రీ చరణ్ పాల్గొన్నారు. తొలుత బాల చౌడేశ్వరి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ఆంజనేయస్వామి, మైలార లింగేశ్వరాలయంలో స్వామి మూలవిరాట్‌ను దర్శించుకున్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బీకే నరసింహమూర్తి, ఎంపీపీ సవిత ప్రభాకర్, స్థానిక సర్పంచ్ దిలీప్‌కుమార్ యాదవ్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి డీవీ రమణ, జిల్లా కార్యదర్శి ప్రభాకర్, ఎంపీటీసీ అమరావతి, స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలు, గ్రామస్తులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

రొళ్ల: గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)లో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని ఎమ్మెల్యే తిప్పేస్వామి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ) ఆవరణలో ఆసుపత్రి అభివృద్ధిపై కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. తొలుత రికార్డులను పరిశీలించి ఓపీ వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వాస్పత్రిలో అన్ని రకాల వైద్య సేవలను అందుబాటులోకి తీసుకు రావడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు 108, 104 ద్వారా విస్తృతంగా సేవలు అందిస్తోందన్నారు. సీహెచ్‌సీలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని సూచించారు. తర్వాత ఎమ్మెల్యేకు ఆసుపత్రి సిబ్బంది పూలమాల వేసి శాలువాతో సన్మానించారు. అనంతరం రొళ్ల పట్టణంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు తీర్థప్రసాదం అందించి ఆలయ మర్యాదలతో సత్కరించారు. కార్యక్రమంలో వైద్యులు సృజన, నాయకులు రంగప్పరాజు, శ్రీనివాస్, నాగేంద్ర, ఆంజనేయులు, యరగుంటప్ప, మహంతేష్, గోవిందప్ప, దేవదాస్ పాల్గొన్నారు.

పెట్టుబడిదారులకు కేంద్రం కొమ్ముకాస్తోంది

హిందూపురం: పెట్టుబడిదారులకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కొమ్ముకాస్తోందని సోషలిస్ట్ యూనిటీ సెంటర్ ఆఫ్ ఇండియా (ఎస్‌యూసీఐసీ) పార్టీ నాయకులు మండిపడ్డారు. ఆదివారం ఐఎంఐ హాలులో జిల్లా కమిటీ సభ్యుడు రంగనాయకులు అధ్యక్షతన పార్టీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కార్యదర్శి గిరీష్ మాట్లాడుతూ దేశంలో విద్యా వైద్య రంగాల ప్రైవేటీకరణ ఆపాలని, ఎన్ఈపీ 2020ను రద్దు చేయాలని, నిరుద్యోగ, మహిళలపై దాడులు, అధికధరలు, కార్మిక, రైతుల సమస్యలను పరిష్కరించాలని 13 డిమాండ్లపై సంతకాలు సేకరించామని, వాటిని రాష్ట్రపతికి పంపుతామన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కేంద్ర కమిటీ సభ్యుడు బీఎస్ అమర్‌నాథ్ మాట్లాడుతూ పేదరికాన్ని నిర్మూలిస్తామని, ధరలు తగ్గిస్తామని, ఏడాదికి కోటి ఉద్యోగాలు ఇస్తామని వంటి మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలపై పన్నుల భారాన్ని మోపి అంబానీ, అదానీ లాంటి పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రామకృష్ణారెడ్డి, అశోక్, సుమలత పార్టీ సభ్యులు రవీంద్ర, కీర్తి, సంజీవరాయప్ప తదితరులు పాల్గొన్నారు.

సింహ గర్జనకు భారీగా తరలివెళ్లిన గిరిజనులు

గోరంట్ల: కదిరి పట్టణంలో ఆదివారం నిర్వహించిన బంజారా సింహ గర్జన సభకు విశ్రాంత కలెక్టర్ రాంశంకరనాయక్, గోరంట్ల జెడ్పీటీసీ పాలేజయరాంనాయక్ ఆధ్వర్యంలో మండలం నుంచి భారీగా తరలివెళ్లారు. పాత ఆర్టీటీ కార్యాలయం నుంచి గిరిజనులు బస్టాండ్ సర్కిల్ వరకు ర్యాలీ చేశారు. అనంతరం బస్టాండ్ సర్కిల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం

రొద్దం: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో దళిత మోర్చా ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై బీజేపీ నాయకులు ఆదివారం ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేపట్టిన అభివృద్ధి పథకాలు, ఎస్సీలకు సబ్‌ప్లాన్, కాలనీలలో నీటి వసతి, రోడ్ల నిర్మాణం, ఇళ్ల నిర్మాణం తదితర పథకాలను వివరించినట్లు మండల అధ్యక్షుడు నీరుగంటి వేణుగోపాల్ తెలిపారు. ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మహదేవ్, సీనియర్ నాయకులు గంగాధరప్ప, మోహన్, ప్రధాన కార్యదర్శులు పవన్, తిప్పేస్వామి, రాజు పాల్గొన్నారు.

ఘనంగా గిరి ప్రదర్శన

హిందూపురం: పట్టణంలోని గుడ్డం రంగనాథ స్వామి ఆలయ గిరిప్రదర్శన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం మూలవిరాట్ రంగనాథస్వామికి పంచామృతాభిషేకాలు నిర్వహించి విశేషంగా పుష్పాలంకరణతో అర్చనలు, పూజలు చేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథస్వామి ఉత్సవ మూర్తులను పూలరథంలో కొలువుదీర్చి గిరి ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓ నాగేంద్ర, అర్చకుడు గోవిందశర్మ, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

రేపు వైద్య శిబిరం

మడకశిరరూరల్: మండల పరిధిలోని హరేసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 27వ తేదీన రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ కరియన్న, వైస్ ఎంపీపీ మూర్తి తెలిపారు. నీలకంఠాపురం పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బంది వివిధ రకాల పరీక్షలు, చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేస్తారని తెలిపారు. గ్రామ సచివాలయం పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రొళ్ల: మండల పరిధిలోని ఆవినకుంట ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఈనెల 27వ తేదీన 'జగనన్న ఆరోగ్య సురక్ష'లో భాగంగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ప్రసాద్, ఈఓఆర్డీ క్రిష్ణప్ప ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వైభవంగా ఆదినారాయణస్వామి బ్రహ్మరథోత్సవం

చిలమత్తూరు: మండల సరిహద్దు కర్ణాటకలోని ఎల్లోడు కొండపై వెలసిన ఆదినారాయణస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం బ్రహ్మరథోత్సవం కన్నుల పండుగలా సాగింది. లక్షలాది మంది భక్తుల నడుమ శ్రీదేవి, భూదేవి సమేతుడైన ఆదినారాయణుడు రథంపై కొలువుదీరి ఊరేగారు. మండలం నుంచిభక్తులు వేలసంఖ్యలో తరలివెళ్లి రథోత్సవాన్ని తిలకించారు.

రాంపురంలో శ్రమదానం

పెనుకొండ రూరల్: మండలంలోని రాంపురంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఆదివారం శ్రమదానం చేశారు. పాఠశాల పరిసరాల్లో ముళ్లకంపలను తొలగించారు. ప్రిన్సిపాల్ కేశవరావు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నరేంద్ర మోదీతోనే దేశాభివృద్ధి

హిందూపురం టౌన్: ప్రధాని నరేంద్ర మోదీ తోనే దేశాభివృద్ధి సాధ్యమని బీజేపీ నాయకులు అన్నారు. ఆదివారం పట్టణంలోని చౌడేశ్వరీ కాలనీ సచివాలయం వద్ద బీజేపీ ప్రజాపోరు యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ప్రజాపోరు జిల్లా కో కన్వీనర్ కేవీ చలపతి, అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ్ కుమార్, జిల్లా సంయోజక్ రమణమూర్తి, స్థానిక ప్రజా పోరు కన్వీనర్ శంకర్, రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు క్రిష్టప్ప, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మంత్రి పర్యటన

సోమందేపల్లి: మండలంలోని చల్లాపల్లి, మాగేచెరువు, నాగినాయని చెరువు, సోమందేపల్లి గ్రామాల్లో మంత్రి, సమన్వయ కర్త ఉషా శ్రీ చరణ్ సోమవారం పర్యటించనున్నారు. ఈ మేరకు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ కన్వీనర్ వెంకట రత్నం ఓ ప్రకటనలో తెలిపారు.

గ్రూప్–2 స్క్రీనింగ్ పరీక్ష ప్రశాంతం

మడకశిరరూరల్: పట్టణంలోని ప్రభుత్వ ఎస్‌వైటీఆర్ డిగ్రీ కళాశాల, వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో ఆదివారం గ్రూప్–2 స్క్రీనింగ్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఈ పరీక్ష కేంద్రాలను పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ పరిశీలించారు. రెండు కేంద్రాల్లో 400 మంది అభ్యర్థులకు గాను 306 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకాగా.. 94 మంది గైర్హాజరైనట్లు డిప్యూటీ తహసీల్దార్ బాలాంజనేయులు తెలిపారు.

బాగా చదివి ఉన్నతస్థాయికి చేరుకోవాలి

హిందూపురం టౌన్: విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలని రసాయన శాస్త్రంలో డాక్టరేట్ గ్రహీత ఆర్.గంగాధర్, మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ సూచించారు. ఆదివారం ముద్దిరెడ్డిపల్లిలోని బాలయోగి స్వామి ఆశ్రమంలో జేఎన్‌టీయూ నుంచి రసాయన శాస్త్రం విభాగంలో డాక్టరేట్ పొందిన పట్టణానికి చెందిన ఆర్.గంగాధర్‌కు సన్మాన కార్యక్రమాన్ని ముద్దిరెడ్డిపల్లి జెడ్పీ పాఠశాల పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

గుండెపోటుతో కాంగ్రెస్ సీనియర్ నాయకుడి మృతి

గుడిబండ: మండల పరిధిలోని రాళ్లపల్లికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వరదరాజులు (50) ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప, రాష్ట్ర కార్యదర్శి జీబీ శివకుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వరదరాజులు మృతదేహానికి నివాళులర్పించారు.

శరవేగంగా డ్రైన్ నిర్మాణ పనులు

చిలమత్తూరు: మండల కేంద్రంలోని కాంప్లెక్స్, ఉర్దూ పాఠశాల సమీపంలో డ్రైన్‌ల నిర్మాణాలు శరవేగంగా సాగుతున్నాయి. డ్రైన్‌లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్ దీపిక దృష్టికి రాగా ఆమె వెంటనే స్పందించి ఎంపీపీ నిధుల ద్వారా పనులు చేయిస్తున్నారు. కాగా రూ.5.50 లక్షలు వెచ్చించి వాటిని నిర్మిస్తున్నారు.

మూర్ఛకు సకాలంలో చికిత్స అందించాలి

పెనుకొండ: సకాలంలో చికిత్స అందితే మూర్ఛ వ్యాధి నయం అవుతుందని నగర పంచాయితీ చైర్మన్ ఉమర్‌ఫారూక్‌ఖాన్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఘనగిరి పాఠశాలలో జేవీవీ ఆధ్వర్యంలో మూర్ఛవ్యాధి చికిత్స శిబిరం నిర్వహించారు. అనంతరం చికిత్సలు నిర్వహించారు. జేవీవీ నాయకులు హరి, ఇమ్రాన్, రాజశేఖర్, నబీ, బాబు, షౌకత్, మురళి, యశ్వంత్ పాల్గొన్నారు.